ప్రజాశక్తి

గురువారం 19 అక్టోబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

జోరుగా అనధికార కట్టడాలు

- ముడుపులిస్తే అక్రమం కాస్తా సక్రమం
- జివిఎంసి ఆదాయానికి గండి

చంద్రంపాలెంలో అక్రమంగా నిర్మించిన షెడ్డు

ప్రజాశక్తి -పిఎం.పాలెం : పరిపాలన రాజధాని అని పాలకులు ఊరిస్తుండటంతో భీమిలి నియోజకవర్గంలోని మధురవాడ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది. అదే స్థాయిలో అక్రమ కట్టడాల జోరు కూడా సాగుతోంది. అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు చేస్తున్నా వాటిని అదుపు చేయాల్సిన జోన్ 2 ఎసిపి, జోనల్ కమిషనర్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వార్డుల్లో చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీలకు అధికారులు కొమ్ము కాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల్లో జివిఎంసి ఆదాయానికి గండికొడుతూ అనధికార నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న జోన్ -2 అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురి నుంచి డిమాండ్ వినిపిస్తోంది.

జివిఎంసి జోన్- 2 ఆరో వార్డులోని 49 నెంబర్ సచివాలయ పరిధి పిఎం.పాలెం తులసినగర్ వాకర్స్ పార్కు సమీపంలోని ఖాళీ స్థలానికి విఎల్‌టి చెల్లించకుండా, జివిఎంసి అనుమతులు పొందకుండా దర్జాగా పెద్ద షెడ్ నిర్మాణాన్ని చేపట్టారు. దీనిపై ప్లానింగ్ సెక్రెటరీని వివరణ కోరగా ప్రస్తుతానికి పని నిలిపివేశామని చెప్పుకొచ్చారు. అనధికార నిర్మాణంపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా పనులు నిలిపేశామని చెప్పడంపై పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

తులసినగర్ వాకర్స్ పార్కు సమీపంలో నిర్మించిన షెడ్డు

చంద్రంపాలెం దుర్గా థియేటర్ సమీపంలో వ్యాపార అవసరాల నిమిత్తం భారీ షెడ్‌ను అక్రమంగా నిర్మిస్తున్నారు. జివిఎంసి నుంచి అనుమతులు పొందకుండా నిర్మాణం చేపట్టడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనికి వచ్చిన కూలీల పనిముట్లను తీసుకువెళ్లిపోయారు తప్ప కట్టిస్తున్న యజమానిపై ఎటువంటి చర్యలూ లేవు. ఆ యజమాని నుంచి ఎక్కువ మొత్తంలో ముడుపులందుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరహా అనధికార నిర్మాణాలు మధురవాడ ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా టౌన్ ప్లానింగ్ ఎసిపి, జోనల్ కమిషనర్ మౌనం వహిస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికార కట్టడాలపై జివిఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొని సంస్థ ఆదాయాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఎంఎస్.స్వామినాథన్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కృష్ణయ్య తదితరులు

సహకార రంగం పరిరక్షణకు ఉద్యమించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య

వార్త మెయిన్ 3వ పేజీలో....

విపత్తుల నివారణపై ప్రత్యేక దృష్టి : మేయర్

ప్రజాశక్తి- విశాఖపట్నం: విశాఖపట్నంలో వాతావరణం మార్పు, విపత్తుల నివారణపై జివిఎంసి ప్రత్యేక దృష్టి సారించిందని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. విశాఖలో వాతావరణ మార్పు, విపత్తుల నివారణపై జివిఎంసి, సస్టైనబుల్ రెసిలెన్స్ యూనిట్ ఆధ్వర్యాన ఫోర్ పాయింట్ హోటల్‌లో బుధవారం టీ - క్యాప్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సువిశాలమైన విశాఖ నగరంలో సముద్ర తీర ప్రాంతం, ఎన్నో ఫ్యాక్టరీలు ఉన్నాయని తెలిపారు. విపత్తుల నియంత్రణకు వాతావరణ సమతుల్యత కోసం జివిఎంసి ప్రత్యేక కార్యాచరణను చేపడుతోందన్నారు. విశాఖలో 35 శాతం శాతం పచ్చదనంతో నిండి ఉందని, దీనిని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పాలస్తీనాపై దాడులు ఆపండి : సిఐటియు

వార్త 8లో..

ఘనంగా ఐసిఐయు స్వర్ణోత్సవాలు

వార్త 5లో..

ఎగుమతుల్లో విఎస్ఇజెడ్ వృద్ధి

వార్త 2లో..

'సెయిల్'తో సమానంగా బోనస్ చెల్లించాలి

వార్త 4లో..

సిఐఐ ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న మెట్రో రైల్ కార్పొరేషన్ ఎమ్‌డి యుజెఎం.రావు

డిసెంబర్ 12 నుంచి ఎక్సాన్ సదస్సు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) ఆధ్వర్యాన డిసెంబర్ 12 నుంచి 16వ తేదీ వరకు బెంగళూరులో ఎక్సాన్ -2023 ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు దూసన్ బొబ్కాట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంట్రీ హెడ్ ఎస్.మంజునాథ్ తెలిపారు. విజన్ 2047 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎకానమీపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నగరంలోని ఫోర్ పాయింట్స్ హోటల్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ, ఎక్సాన్ ఎగ్జిబిషన్‌కు 15 దేశాల నుంచి సుమారు 80 సంస్థలు హాజరై తమ ఉత్పత్తులను, సాంకేతికతను ప్రదర్శించనున్నాయని తెలిపారు. ఆర్ఎస్ బిల్డర్స్ ఎగ్జిక్యూటివ్ పార్టనర్ ప్రదీప్ పాలడుగు అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి యుజెఎం.రావు మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో భారతీయ రైల్వేలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని

మిగతా 2లో..

హక్కులు కల్పిస్తే నమస్కరిస్తాం.. నష్టం జరిగితే పిడికిలి బిగిస్తాం...

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కార్మికులకు హక్కులు కల్పిస్తే నమస్కరిస్తామని, నష్టం కలిగిస్తే పిడికిలి బిగించి పోరాడతామని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, అధ్యక్షుడు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరికూటి రాజు స్పష్టంచేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తమ యూనియన్ సమ్మె పోరాటం సందర్భంగా జివిఎంసి అధికారులు రాత మూలకంగా ఇచ్చిన మినిట్స్‌లో నీటి సరఫరా విభాగంలో ఉన్న టర్న్ కాక్‌లు, ఎలక్ట్రికల్ హెల్పర్లకు వేతనాలు రూ.18,500 చెల్లించాలని, ఐటిఐ ఉన్నవారికి స్కిల్ వేతనాలు రూ.21,500 అమలు చేయడానికి, డెత్ పోస్టులు కార్మికుల బిడ్డలకే ఇవ్వడానికి, హెల్త్ రిస్క్ ఉన్న చెత్త తరలించే డ్రైవర్లు, వెటర్నరీ, మలేరియా, యుజిడి కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లింపునకు, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 చెల్లించడానికి, ఈ నెల 19న జరిగే జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో ఎజెండాగా పెడతామని చెప్పినా ఇప్పుడు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా వీటిని ఎజెండాలో పెట్టించాలని, మినిట్స్‌కు గౌరవం ఇవ్వాలని, లేకుంటే ప్రభుత్వం మీద, జివిఎంసి మీద నమ్మకం పోతుందని మంగళవారం వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. మినిట్స్ ప్రకారంగా టేబుల్ ఎజెండాలో పెట్టి, చర్చించి, ఆమోదించి అమలు చేయకపోతే

మిగతా 2లో..

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి, నూకరాజు తదితరులు

మొదటి పేజీ తరువాయి..

హక్కులు కల్పిస్తే నమస్కరిస్తాం.. నష్టం జరిగితే పిడికిలి బిగిస్తాం...

సిఐటియు విధానం ప్రకారంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మినిట్స్ ప్రకారం ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న రైవాడ్ కెనాల్, ఐటిఐ క్వాలిఫికేషన్ ఉన్నవారికి మాత్రమే ఎజెండా 4లో చేర్చారని, అదే అంశంలో మిగిలిన వాల్వు ఆపరేటర్లు, ఎలక్ట్రికల్ హెల్పర్స్, ఫిట్టర్ హెల్పర్లను పేర్కొనలేదని వివరించారు. వీరికి గత సంవత్సరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఉత్తర్వు నెంబర్-7 ప్రకారం 25 శాతం జీతం పెరగాల్సి ఉందన్నారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల వీరికి ఒక్క రూపాయి కూడా పెరగలేదన్నారు. వీరు గత 18, 22 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, పని ఆధారంగా వీరంతా సెమీస్కిల్డు క్యాటగిరీ-2 కిందకు వస్తారని పేర్కొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో సదరు ఎజెండా 4లో పై మూడు కేటగిరిలకు సంబంధించినవి చేర్చాలని కోరారు.

పబ్లిక్ హెల్త్ కార్మికుల కారుణ్య నియామకాలు, 60 సంవత్సరాల రిటైర్ అయిన కార్మికుల బిడ్డలకు 482 ఖాళీ పోస్టులను కార్మికుల బిడ్డలకే కేటాయిస్తామని మినిట్స్‌లో స్పష్టంగా హామీ ఇచ్చారన్నారు. అయినా 218 మందికి మాత్రమే పోస్టులు ఇచ్చారని తెలిపారు. మిగిలిన 250 పోస్టులను కార్మికుల బిడ్డలకి కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎగుమతుల్లో విఎస్ఇజెడ్ వృద్ధి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ 2023 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య కాలంలో రూ.1,04,278 కోట్ల ఎగుమతులతో 30 శాతం వృద్ధిని నమోదు చేసిందని జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల తెలిపారు. గత సంవత్సరం కంటే 2022-23 సేవల ఎగుమతులు రూ.76,413 కోట్లుతో 34 శాతం పెరిగాయని వివరించారు. సరుకుల ఎగుమతులు రూ.28,315 కోట్లు ఉన్నాయని తెలిపారు. సరుకుల ఎగుమతుల్లో మునుపటి సంవత్సరంతో పోలిస్తే 21 శాతం పెరిగాయని పేర్కొన్నారు. విసెజ్ రూ.1,04,961 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి ఈ ఏడాది జూన్ 30 నాటికి 6,61,579 మందికి ఉపాధి కల్పించిందని తెలిపారు. 2వ త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్ 2023) 11 కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలు, రెండు ఇఒయు ప్రతిపాదనలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం పొందాయని వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రూ.167 కోట్ల పెట్టుబడితో పాటు 4048 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కొత్త సెజ్ యూనిట్‌ల ప్రతిపాదనలు అక్షర మెటల్స్ ప్రైవేటు లిమిటెడ్, గియా క్రూ ప్రైవేటు లిమిటెడ్, న్యూట్రాస్యూటికల్స్ లీ హెల్త్ డొమైన్, సల్గో మినరల్స్, తన్మయి లాజిస్టిక్స్, ఆమోదం పొందాయని తెలిపారు. తెలంగాణలో, 6 కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని వివరించారు.

డిసెంబర్ 12 నుంచి ఎక్స్పాన్ సదస్సు

(మొదటిపేజీ తరువాయి...) తెలిపారు. ప్రజలకు అతితక్కువ ఖర్చుతో అత్యాధునిక రవాణా సదుపాయాలు మెట్రో రైల్ అందిస్తోందన్నారు. తాము ఇప్పటికే 4 కారిడార్‌లలో 140 కిలోమీటర్ల మేర నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మొదటి కారిడార్‌లో స్టీల్‌ప్లాంట్- కొమ్మాది మధ్య 34 కిలోమీటర్లు 54 స్టేషన్లతో ఉంటుందని, 2వ కారిడార్ గురుద్వారా జంక్షన్ - పాత పోస్ట్‌ఆఫీస్ మధ్య 5.07 కిలోమీటర్లు 6 స్టేషన్లతోను, 3వ కారిడార్ తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ మధ్య 6.75 కిలోమీటర్లు 7 స్టేషన్లతో, 4వ కారిడార్ కొమ్మాది- భోగాపురం ఎయిర్‌పోర్టు మధ్య 40.67 కిలోమీటర్లు 12 స్టేషన్లతో నిర్మించనున్నామని తెలిపారు. ఈ సమీక్షలో స్కేయింగ్ స్టెట్టర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు ఇఎల్.కిరణ్‌బాబు, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, సిఐఐ విశాఖపట్నం చైర్మన్ పిపి.లాల్‌కృష్ణ, పలువురు పారిశ్రామిక వేత్తలు, సిఐఐ సభ్యులు పాల్గొన్నారు.

927వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను విరమించాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 927వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేస్తున్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదని అంటున్నారని, అలా కాకుండా ఎప్పటికీ ప్రయివేటీకరణ జరగదని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి గురుమూర్తి, లక్ష్మణరావు, నల్లయ్య, జి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డు వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి 18వ వార్డు పరిధి ఎంవిపి కాలనీ సెక్టర్ 9 అప్పుఘర్ మెయిన్ రోడ్డులో వైసిపి కార్యాలయాన్ని వార్డు అధ్యక్షులు పుక్కళ్ల ధనలక్ష్మి, వైసిపి నాయకుడు శంకర్ ఆధ్వర్యాన ఎంపీ ఎంవివి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమానికి చిరునామాగా మారిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. అప్పుఘర్ రామాలయం అభివృద్ధికి తన సొంత నిధులు రూ.20 లక్షలు ఖర్చు చేస్తానని తెలిపారు. వినాయకుని ఆలయం అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబిరెడ్డి, మొల్లి అప్పారావు, ముప్వల లక్ష్మి, సురేష్, ఉమ్మిడి స్వాతిదాస్, పీతల గోవింద్, సూరాడ వెంకట లక్ష్మి దాసు, బంగారి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో చిత్ర షూటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సింహాచలం దేవాలయం రాజగోపురం వద్ద రామయోగి గెలాక్సీ నిర్మాణంలో అడారి మూర్తి సాయి (దహనం ఫేం) దర్శకత్వంలో ఎంఎస్.మూర్తి నిర్మాతగా వ్యవహరిస్తున్న నూతన కుటుంబ కథా చిత్రం ప్రారంభమైంది. సంయుక్త - సోని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు క్లాప్ కొట్టగా, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కానూరు, విజయవాడ.

M.A. No. 47/2023 in First Apeal No. 41/2022

బిట్వీన్
నెచురల్స్ బ్రాంచి మేనేజర్, యస్.ఆర్.ప్లాజ, విశాఖపట్నం ... పిటీషనరు
మరియు
ఆచంట స్వర్ణలక్ష్మి అండ్ అనదర్ ... రెస్పాండెంట్స్

ప్రతివాది నెం.1 : ఆచంట స్వర్ణలక్ష్మి, భర్త : లేటు పెద్రాజు కుమార్, డోర్ నెం. 43-5-9, ప్లాట్ నెం. 204, శ్రీ శకుంతల రెసిడెన్సీ, రైల్వేకాలనీ, విశాఖపట్నం **(ఆర్-1)**

మీరు పైన తెలిపిన చెక్కు పిటీషన్ M.A. No. 47/2023 in First Apeal No. 41/2022 లో 1వ ప్రతివాది అయి వున్నారు. వివాదాల కోర్టువారు అనగా స్టేట్ కమిషన్ వారు మరియు వాది అడ్వకేటుగారు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పైన తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల పరిష్కార కమిషన్ విజయవాడ వారి యొక్క ఉత్తర్వులు ప్రకారం మీరు 14-11-2023 వ తేదీ ఉదయం 10-30 గం.లకు సదరు కమీషన్ వారి ముందు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఈ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది: 14-11-2023

శ్రీ సిహెచ్.వెంకయ్య,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 7981748106

నోటీసు

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

O.S No : 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ..... వాదులు
మరియు
గుంజి సురేష్‌బాబు మరియు 19 మంది ఇతరులు .... ప్రతి వాదులు

To
D2) వింజం శ్రీనివాసరావు
తండ్రి గురవయ్య, డోర్ నెంబర్ : 45-34-6,
అకాయపాలెం, విశాఖపట్టణం సిటీ

పై దావాలో ఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపిననూ అవి తిరస్కరణ అయినవి. సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారా కోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది:02-11-2023 న ఉదయం 10:30 కు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది **02-11-2023** ఇట్లు

ఆళ్ల హరిబాబు
అడ్వకేట్,ఒంగోలు
ప్రకాశం జిల్లా

IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, SRIKAKULAM
E.P.NO. 22/2021 IN A.C.P. 254/2019

Between: **MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SRIKAKULAM BRANCH, Rep.by its Branch Manager/Foreman,** --Decree Holder
And: **BODDEPALLI UPENDRA RAO AND OTHERS** --Judgment Debtors

To,
JDR NO-1 BODDEPALLI UPENDRA RAO S/0.KRISHNA MURTHY, W/AS SR. PASSENGER GUARD, E.CO. RAILWAY, VISAKAPATNAM DIST.,
JDR NO-4 YENNI JAGAN KUMAR S/0.SATYAM, W/AS SR. GOODS GUARD/WMY, E.CO.RAILWAY, VISAKAPATNAM DIST.

Please take notice that the above decree holder filed the above Execution petition for realisation of the Execution Petition amount etc., by way of SALARIES etc., for an amount of Rs. 5,16,715/- Under Order 21, Rule 48 of C.P.C.
You are hereby directed to appear before the above said Hon'ble court in person or by an Advocate duly authorized on **29/11/2023 at 10-30 A.M.** failing which exparty orders willbe passed against you and the matter willbe decided in your absence.

(BY ORDER OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, SRIKAKULAM)

PUDI RAMBABU
Advocate for Decree Holder
Srikakulam.

IN THE HONOUERABLE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S.No.782/2007.

Between:-
Sri Yelamanchili Venkateswara Rao. ....Plaintiff.
AND:
Sri Avanapu Narasinga Rao (died), etc.,. ....Defendants.
To:

The addresses of the Defendants 11 to 14 respectively:

1. Smt. Avanapu Venkata Ratnam, W/o late Narasinga Rao, Aged about 76 years, Door No.5-39/2, Vivekanandha Nagar, Old Dairy Farm, Visakhapatnam.
2. Sri Avanapu Surya Prakash Rao, S/o late Narsinga Rao, Aged about 47 years, Door No.5-39/2, Vivekanandha Nagar, Old Dairy Farm, Visakhapatnam.
3. Smt. Makkuva Rajeswari, W/o Prasad, D/o late Narasinga Rao, Aged about 51 years, D.No.10-42-5, Ram Nagar, Near RTC Complex, Visakhapatnam.
4. Smt. Mokara Syamala Devi, W/o Sri Sankara Rao, D/o late Narasinga Rao, Aged about 49 years, Door No. 12-13-6, Prakash Rao Peta, Maharanipeta (P), Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiffs against you and two others, which is posted to **01-11-2023** and you and the other defendants are directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

K.V.N.Thammanna Setty,
Advocate for the Plaintiff
Vizianagaram.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 666/2023

Between :
STATE BANK OF INDIA, SME Centre Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
Keshav Enterprises, Rep. by its Proprietrix: Allu Laxmi Kumari & Another ...Defendants

SUMMONS

To,
D-1: Keshav Enterprises, Rep. by its Proprietrix: Allu Laxmi Kumari, D.No.48-1-30/17, Reddy Hospital Road, Sri Nagar, Visakhapatnam-530016.
D-2: Allu Laxmi Kumari, W/o.Bhaskar,aged 45 years, Proprietor of M/s.Keshav Enterprises, R/at D.No.48-1-30/17, Reddy Hospital Road, Sri Nagar, Visakhapatnam-530016.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **02-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-11-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.38/2023 in O.S.81/2018

Between :
Muppidi Sesha Sai, Rep by her GPA Holder **Sri Bogadala Rajesh** ...Petitioner/2nd Defendant
And
Gollakota Venkata Subba Rao ...Plaintiff/Respondent
Gandham Satyanarayanamma & 2 others ...Respondents/Defendants

NOTICE to Respondent No.2

To,
R-2:Gandham Satyanarayanamma, W/o.Nanda Gopal, Hindu, aged about 65 years, R/at D.No.8-3-10/4, Pedawaltair, Visakhapatnam.

Please take notice that the above petition is filed an interim application in I.A.38/2023 in the above suit to set aside the ex-parte decree dated 26-02-2021 issued by the Hon'ble Court of VI Addl. Senior Civil Judge, Visakhapatnam and the same stands posted to **08-11-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. Arun Dev,
K. Raja Goplala Rao,
G. Satyanarayana Rao
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.37/2023 in O.S.81/2018

Between :
Muppidi Sesha Sai, Rep by her GPA Holder **Sri Bogadala Rajesh** ...Petitioner/2nd Defendant
And
Gollakota Venkata Subba Rao ...Plaintiff/Respondent
Gandham Satyanarayanamma & 2 others ...Respondents/Defendants

NOTICE to Respondent No.2

To,
R-2:Gandham Satyanarayanamma, W/o.Nanda Gopal, Hindu, aged about 65 years, R/at D.No.8-3-10/4, Pedawaltair, Visakhapatnam.

Please take notice that the above petition is filed an interim application in I.A.37/2023 in the above suit to condone a delay of 599 days caused in filing the petition to set aside the ex-parte decree passed against the petitioner/2nd defendant in the above suit and the same stands posted to **08-11-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. Arun Dev,
K. Raja Goplala Rao,
G. Satyanarayana Rao
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.36/2023 in O.S.81/2018

Between :
Muppidi Sesha Sai, Rep by her GPA Holder **Sri Bogadala Rajesh** ...Petitioner/2nd Defendant
And
Gollakota Venkata Subba Rao ...Plaintiff/Respondent
Gandham Satyanarayanamma & 2 others ...Respondents/Defendants

NOTICE to Respondent No.2

To,
R-2:Gandham Satyanarayanamma, W/o.Nanda Gopal, Hindu, aged about 65 years, R/at D.No.8-3-10/4, Pedawaltair, Visakhapatnam.

Please take notice that the above petition is filed an interim application in I.A.36/2023 in the above suit to permit Sri Bogadala Rajesh, S/o. B.S. Rao, to represent the 2nd defendant in the above suit as her Power of Attorney Holder and the same stands posted to **08-11-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. Arun Dev,
K. Raja Goplala Rao,
G. Satyanarayana Rao
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A.9/2022 in O.S.282/2021

Between :
Smt. Reddy Satya Suneetha ...Petitioner/Plaintiff
And
Beesapu Adilakshmi &10 others ...Respondents/Defendants

NOTICE

To,
R-8 : Smt. Sabbarapu Syamala, W/o.Satyanarayana, R/at. Bheemuni patnam, Sundara Rao Veedhi, Visakhapatnam District.
R-9: Smt. Uppalapati Kanaka Latha Devi, W/o.Venkata Lakshmi Narasimha Raju, R/at. Main Road, Bheemuni - patnam, Visakhapatnam District.

Please take that the above named petitioner/plaintiff instituted the above suit for declaration and also filed Order 1 Rule 10 against you, etc., and the matter stands posted to **06-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-11-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

ALAJANGI RAMMOHAN
Advocate, Visakhapatnam.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ మల్లికార్జున : వివిధ సమస్యలపై 79 అర్జీల స్వీకరణ

వికలాంగుల వద్దకు వెళ్లి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి- పెందుర్తి : సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటికి సకాలంలో, శాశ్వత పరిష్కారం చూపటమే జగనన్నకు చెబుదాం అంతిమ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం స్థానిక మహిళా ప్రగతి భవన్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కెఎస్. విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి 79మంది నుంచి వినతులు స్వీకరించారు. జుత్తాడ, అక్కిరెడ్డిపాలెం జగనన్న కాలనీలో సమస్యలను ఎంపిపి ఎమ్.నాగమణి విన్నవించారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని పలువురు సర్పంచ్‌లు మొరపెట్టుకున్నారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి రీసర్వే, భూ సరిహద్దులు, విస్తీర్ణం, విభేదాలు, ఆక్రమణలు, జివిఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పన, మురుగు కాలువల తవ్వకం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, వీధిలైట్ల సమస్యలపై విన్నవించారు. విద్యుత్ బ్యాటరీ సహకారంతో నడిచే ట్రైసైకిల్ కావాలని కోరుతూ అర్జీలు తీసుకొచ్చినవికలాంగుల వద్దకు కలెక్టరే స్వయంగా బయటకు వెళ్లి వినతులు స్వీకరించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఎడిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన ఫిర్యాదులను సమగ్ర అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని, రీఓపెన్ అయ్యే పరిస్థితి ఉండకూడదని అధికారులకు సూచించారు. అవసరమైతే సంయుక్త క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, తహశీల్దార్ శ్యామ్, ఎంపిడిఒ అప్పారావు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంపీ ఎంవివి, కార్పొరేటర్ కెల్ల సునీత

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి13వ వార్డు శ్రీకాంత్‌నగర్, జెఎన్ఎన్‌యుఆర్‌ఎం కాలనీ వద్ద సామాజిక భవన నిర్మాణానికి బుధవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. విశాఖ ఎంపీ కోటా నిధులు రూ.25 లక్షల వ్యయంతో ఈ సామాజిక భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ మాట్లాడుతూ,త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ, వైసిపి నేతలు చొక్కర శేఖర్, పిల్లి వీర్రాజు, శిరీష, సాగరిక, బేత దుర్గారావు, వైసిపి బిసి సెల్ నాయకులు బోని శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న చంద్రశేఖర్

ప్రజాశక్తి -తగరపువలస : తీవ్ర అనారోగ్యంతో ఇటీవల మతి చెందిన పి.రామకృష్ణ కుటుంబాన్ని బుధవారం వైసిపి నేతలు పొట్నూరు చంద్రశేఖర్, తదితరులు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు దాతల సాయంతో సేకరించిన రూ.18వేలు ఆర్థికసాయం అందజేశారు.

సకాలంలో సమగ్ర భూ రీసర్వే పూర్తి

సర్వే పరిశీలిస్తున్న జెసి విశ్వనాథన్

ప్రజాశక్తి -ఆనందపురం : సకాలంలో సమగ్ర భూ రీసర్వే పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ ఆదేశించారు. బుధవారం గండిగుండం, మామిడిలోవ, గుడిలోవలో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వే త్వరగా పూర్తిచేయాలన్నారు. రైతులందరూ సర్వేకు సహకరించాలన్నారు. మామిడిలోవ తదితర సిగ్నల్ లేని ప్రాంతంలో ఆఫ్‌లైన్ విధానంలో సర్వే పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 16 పంచాయతీల్లో రీసర్వే పూర్తయిందని, మిగిలిన పంచాయతీల్లోనూ త్వరలో పూర్తిచేస్తామని జెసి విశ్వనాథన్‌కు తహశీల్దార్ లోకవరపు రామారావు వివరించారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ భాస్కరరెడ్డి, వైసిపి నేత బలిరెడ్డి మహేష్, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎన్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు డాక్టర్ ఎం రమణ, పార్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆటో, మోటార్ వాహన డ్రైవర్లకు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ఆటో, మోటార్ వాహనాల డ్రైవర్లకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ రహిమాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రహిమాన్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్.కాసుబాబు, పడాల గోవింద మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఆటో, మోటార్ వాహన డ్రైవర్లు ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు, కార్లు కొనుక్కొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంవత్సరానికి పన్నుల రూపంలో రూ.వేలల్లో చెల్లిస్తున్నప్పటికీ, వీరికి భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆటో,మోటార్ కార్మికులు చెల్లిస్తున్న పన్నుల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక శాతం సెస్సు రూపంలో కేటాయించి, భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధిక జరిమానాలు వసూలు చేసే జిఒలు 21,31లను రద్దు చేయాలని, రోజువారి పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్‌టి పరిధిలోకి తేవాలని, ఆన్ లైన్ ఈ చలానా కేసులు ఎత్తి వేయాలని, ప్రమాదంలో డ్రైవర్ మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ పాలసీని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ తరపున కలెక్టరేట్‌లో డిఆర్‌ఒకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కె.సింహాద్రి, ఈగలవలస అప్పలరాజు, అడ్డూరి శంకర్రావు, లోకేష్ గణేష్, వెంకట్రావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యం

కెకె.రాజును సత్కరిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి- సీతమ్మధార : అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం, ప్రజలకు చేరువలో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాలని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కెకె.రాజు అన్నారు. బుధవార సీతమ్మధార కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జెసిఎస్ 1 సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్, రాష్ట్ర యాత కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత, మండల ఇన్‌ఛార్జిలు జివి రమణి, మురళీకృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు సంపగి శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, నేతలు తాడి జగన్నాధరెడ్డి, గుడ్ల భాస్కరరెడ్డి, బల్లా శ్రీనివాస్, బోగవల్లి గోవింద్, ముచ్చల సంతోష్, వెంకటేష్ పాల్గొన్నారు.

విలువలు పాటిస్తే యువతకు ఉజ్వల భవిత

ప్రజాశక్తి- మధురవాడ : యువతరం విలువలు పాటిస్తూ ఉన్నతమైన వక్తిత్వంతో ఆదర్శంగా నిలవాలని తద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రభ నిమ్మించిన భక్తదాస సూచించారు. బుధవారం గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ, మనిషిలోని రాక్షస ప్రవృత్తి జీవితంలో ఎదగకుండా అడ్డు పడుతుందని, దాన్ని సంహరించి విజయం సాధించడమే విజయదశమి, దసరా పండుగ అంతరార్థం అన్నారు. చెడు మార్గాన్ని, దేశానికి సమాజానికి హాని చేసే ప్రవృత్తులకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ మంచిని ప్రోత్సహించడం, విలువలు పాటించడం, సమాజ హితాన్ని కోరుకోవడం గురించి భారతీయ సంప్రదాయాలను చాటుతాయన్నారు. యువత ఏ రంగంలోకి ప్రవేశించినా, వృత్తి ధర్మాన్ని, విలువలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్‌ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ పాల్గొన్నారు. వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

నేరాలు ఘోరాలు

యువతి దారుణహత్య

ప్రజాశక్తి-సీతమ్మధార : నగరంలోని ద్వారకనగర్ మూడో లైన్ సత్యశ్రీదేవి కాంప్లెక్స్‌లో దారుణం చోటుచేసుకుంది. యువతీ,యువకుడు పరస్పరం కత్తితో దాడి చేసుకున్న ఘటనలో మహిళ సువ్వాడ సుజాత అక్కడికక్కడే మృతి చెందింది.. యువకుడు ఉమామహేష్‌కు తీవ్ర గాయాలుకాగా, చికిత్సకు కెజిహెచ్‌కు తరలించారు. డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య మొదలైన గొడవ తీవ్రమై, పరస్పర కత్తులతో దాడులు చేసుకునేంత వరకు వచ్చిందని అంటున్నారు. దీనిపై ద్వారక సిఐ సింహాద్రినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆరిలోవ: సాగరతీరం తెన్నేటి పార్కు సమీపంలోని వైఎస్సార్ వ్యూ పాయింట్ ఎదురుగా గల సీతకొండ వద్ద ఒక గుర్తుతెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది. బుధవారం సాయంత్రం ఓ వ్యక్తి కొండ వాలున పూర్తిగా పాడైపోయిన ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించడంతో ఆరిలోవ ఎస్ఐ సూర్యనారాయణ సిబ్బందితో వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించారు. మృతునికి 50 నుంచి 55 ఏళ్ళు ఉంటాయని, శరీరంపై బొబ్బలు వచ్చి శరీరం చాలా వరకు కుళ్లిపోయి ఉందని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు.

అద్దింటి గొడవపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పెందుర్తి : 95వ వార్డు కృష్ణరాయపురం గ్రీన్‌పీస్ అపార్ట్‌మెంట్‌లో అద్దింటి గొడవపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం విలేకర్లతో బైరెడ్డి పీర్లు మాట్లాడుతూ, తాను గౌతమి అనే మహిళకు అపార్ట్‌మెంట్‌ను నాలుగేళ్ల క్రితం అద్దెకిచ్చానన్నారు. తన బ్యాంకు అకౌంట్‌కు ఆన్‌లైన్‌లో అద్దె జమచేయాలని సూచించానని, అయితే కొద్దినెలలుగా ఆమె అద్దె డబ్బులు ఇవ్వడం లేదన్నారు. దీనిపై ఆమెను ప్రశ్నించడంతోపాటు, అద్దె ఇవ్వనందున అపార్ట్‌మెంట్ ఖాళీ చేయాలని రెండు నెలల క్రితమే చెప్పానన్నారు. స్పందించక పోవడంతో, ఆమె సమక్షంలోనే సామానన్ను బయట వేశామన్నారు. దీనిపై న్యాయం కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

లఘుచిత్రాల ప్రదర్శన

ప్రజాశక్తి-సీతమ్మధార : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ పౌరగ్రంథాలయంలో దసరాను పురస్కరించుకుని లఘుచిత్రాల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. మానవ సంబంధాలు, సామాజిక బాధ్యత అంశాలను ప్రతిబింబించే చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. మనదేశంతోపాటు బంగ్లాదేశ్, నేపాల్, కొరియా, ఇరాన్, తదితర దేశాలకు చెందిన లఘు చిత్రాలను ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రదర్శిస్తున్నట్లు వైజాగ్ ఫిలిం సొసైటీ గౌరవకార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. ముగింపు సమావేశంలో బి.చిన్నారావు, నారాయణ, సుధాకర్,డాక్టర్ అపర్ణ, మూర్తి, ఉషారాణి పాల్గొన్నారు.అనంతరం ప్రదర్శించిన చిత్రాలపై సమీక్ష నిర్వహించారు.

సూర్యకళకు రూ.3 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-విశాఖపట్టణం : స్థానిక విక్టోరియా ఆసుపత్రిలో పనిచేస్తూ అనుకోని ప్రమాదంలో ఎడమ కన్ను కోల్పోయిన కాంట్రాక్టు స్టాఫ్ నర్సు కోమటి సూర్యకళకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందింది. జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆమెను పిలిపించి మాట్లాడారు. తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షల చెక్కును జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ బుధవారం సూర్యకళకు అందజేశారు. ఈ నగదుతో శస్త్ర చికిత్స చేయించుకుంటానని సూర్యకళ ఆనందంగా చెప్పారు.

ఆర్థిక అక్షరాస్యతపై వర్క్‌షాప్

ప్రజాశక్తి -తగరపువలస: స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్థికఅక్షరాస్యతపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైనాన్షియల్ ప్లానింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎస్ఎస్ స్కీములు, తదితర అంశాలపై ఆర్‌బిఐ అధికారి పిఎం పూర్ణిమ, కౌన్సిలర్ మధుసూదనరావు ఎంబిఏ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ చంద్రశేఖర్, ఎంబిఏ విభాగాధిపతిడాక్టర్ యు.రాము,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రారంభించకుండానే శిథిలావస్థకు...

- వృథాగా సుజల స్రవంతి నీటిశుద్ధి ప్లాంట్లు
- నిర్మించి ఐదేళ్లు గడిచినా వినియోగంలో నిర్లక్ష్యం
- రూ.లక్షల ప్రజాధనం వెచ్చించినా నిరుపయోగం

ప్రజాశక్తి - ఆరిలోవ : పేదలకు శుద్ధి చేసిన సురక్షిత నీటిని అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వహయాంలో నెలకొల్పిన సుజల స్రవంతి నీటి శుద్ధి ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. అప్పట్లోనే నిర్మాణం పూర్తయినప్పటికీ, ప్రారంభానికి నోచుకోక పోవడం, ఇంతలో ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో ఐదేళ్లగా వీటిని పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఫలితంగా ప్రారంభానికి నోచుకోకుండానే ఇవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, లక్షల ప్రజాధనం దుర్వినియోగమైందని పలువురు ఆవేదన చెందుతున్నారు. జివిఎంసి 13వ వార్డు పైనాపిల్ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, హుదూద్ తుఫాన్ బాధితులకు నిర్మించిన సముదాయం, ఆరిలోవ కాలనీ, శ్రీకాంత్‌నగర్ ప్రాంతాల్లో సుజల స్రవంతి పథకంలో భాగంగా అప్పటి టిడిపి ప్రభుత్వం ఒక్కొక్క ప్లాంట్‌కు సుమారు రూ.15 లక్షల చొప్పున మూడువాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. వీటి నిర్మాణం పూర్తయినా, అంతలోనే ఎన్నికలు రావడంతో ప్రారంభానికి నోచుకోక, ఏ ఒక్కటీ వినియోగంలోకి రాలేదు. దీంతో ప్రారంభించ కుండానే ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫై యంత్రాలు పాడైపోయాయి. పేదలకు రూ.2 లకే 20 లీటర్ల శుద్ధి చేసే నీరు అందుబాటులోకి రాకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించారన్న భావనో, మరేమిటో తెలియదు గానీ, నిర్మాణం పూర్తి చేసుకున్న వీటిని ఐదేళ్లలో వినియోగంలోకి తేకపోవడం మాత్రం విడ్డూరం. అధికారులు, నేతల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగానే చెప్పొచ్చని స్థానికులు భావిస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వీటిని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో శిథిలావస్థకు చేరిన నీటి శుద్ధి ప్లాంట్

22న స్టీల్‌ప్లాంట్‌లో బతుకమ్మ వేడుకలు

మాట్లాడుతున్న స్టీల్ తెలంగాణ ఉద్యోగులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఈ నెల 22న ఉక్కునగరంలోని సీ భవన్‌లో సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ వేడుకలు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలిపింది. బుధవారం నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.కుమారస్వామి, జి.ఆనంద్ మాట్లాడుతూ ఈ వేడుకలకు ఉక్కు సిజిఎం(వర్క్స్) ఇన్‌ఛార్జి ఎన్‌వి. స్వామి ముఖ్య అతిథిగాను, గౌరవ అతిథులుగా డబ్ల్యుఎండి, ఎస్ఎంఎస్-1 విభాగాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌లోని తెలంగాణ ఉద్యోగ కుటుంబాలంతా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, ఎన్ .నర్సింగరావు, జి.మల్లేశం, టి.ప్రభాకర్, సిహెచ్ రవికుమార్, అధికారులు ఎన్.వీరేశం, బి.గణేష్, మోతుకూరి వేణుగోపాల్, బి. వీరయ్య పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ నూతన కార్యవర్గం

అక్కయ్యపాలెం జోన్ అధ్యక్షుడు కోటి

ప్రజాశక్తి-సీతమ్మధార : డివైఎఫ్ఐ అక్కయ్యపాలెం జోన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. తెలిపిన బుధవారం తాటిచెట్లపాలెంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డివైఎఫ్ఐ అక్కయ్యపాలెం జోన్ అధ్యక్షుడిగా వి.కోటి, కార్యదర్శిగా పి.దుర్గతోపాటు నలుగురు కార్యదర్శివర్గ సభ్యులు, మరో 15మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కోటి మాట్లాడుతూ, యువత హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు.

కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఈ నెల 16, 17 తేదీల్లో గుంటూరు జిల్లా, మేడికొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన అండర్-14 సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో స్థానిక కెజిబివి బాలికలు విన్నర్స్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ గంగాకుమారి తెలిపారు. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా తమ పాఠశాల విద్యార్థిని బి ప్రవల్లిక ఎంపికైనట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ గంగాకుమారి, పిఇటి వరలక్ష్మి అభినందించారు.

ట్రాన్స్‌కో ఎఇగా సురేష్

ఎఇఇ సురేష్

ప్రజాశక్తి -పిఎం.పాలెం: జివిఎంసి మూడవ జోన్ కొమ్మాది విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇగా డి.నరేష్ బుధవారం ఉద్యోగబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది సహాయ సహకారాలతో సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానన్నారు. గోపాలపట్నం డివిజన్ ఎల్‌టి మీటర్స్ ఎఇగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

'సెయిల్'తో సమానంగా బోనస్ చెల్లించాలి

ఉక్కు కార్మికుల ధర్నా

వైఎస్ఆర్‌టియు ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : సెయిల్‌తో సమానంగా విశాఖ ఉక్కు కార్మికులకు బోనస్ చెల్లించాలని స్టీల్ వైఎస్ఆర్‌టియు ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఉక్కు బిసి గేట్ వద్ద స్టీల్ వైఎస్ఆర్‌టియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు, ఈ సందర్భంగా మస్తానప్ప మాట్లాడుతూ గత బోనస్ బకాయిలు రూ.9,500తో కలిపి సెయిల్‌తో సమానంగా విశాఖ ఉక్కు కార్మికులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగసంస్థగానే కొనసాగించాలని, సొంత ఐరన్ గనులు కేటాయించాలని, 2017 జనవరి ఒకటి నుంచి ఎన్‌జెసిఎస్ ప్రకారం బకాయిలతో కలిపి కొత్త వేతనాలు చెల్లించాలని, అన్ని విభాగాల్లో కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. స్టీల్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపు, స్కిల్డ్ కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు హెల్త్ కార్డులు, మిగిలిన 8500 ఆర్-కార్డు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ధర్నాలో మార్టుపూడి పరదేశి, పిట్టా రెడ్డి, క్రి దాలినాయుడు, ఎన్వేటి రమణ, నక్క వెంకటరమణ, నల్లిమిల్లి శ్రీనివాసరెడ్డి, అండిబోయిన అప్పారావు, బొడ్డుపల్లి రమేష్, శ్రీను పాల్గొన్నారు.

కోర్టు ధిక్కరణపై న్యాయస్థానానికి...

జిల్లా కోర్టుకు హాజరైన విశాఖ డెయిరీ కాంట్రాక్ట్ కార్మికులు

ప్రజాశక్తి-గాజువాక: విశాఖ డెయిరీలోని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలంటూ ట్రిబ్యునల్‌తోపాటు లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పులను యాజమాన్యం అమలు చేయకపోవడంపై వారు బుధవారం జిల్లా కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పులను అమలు చేయకుండా యాజమాన్యం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందని, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

విశాఖ డెయిరీలో 1983 నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్లో 68మందిలో 40మందిని 1992లో రెగ్యులర్ చేశారు. దీంతో మిగిలిన 28మంది ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, కార్మికులకు అనుకూలంగా వారిని పర్మినెంట్ చేయాలని 2017 జూన్‌లో ట్రిబ్యునల్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ తీర్పు అమలు కాకపోవడంతో వారంతా లేబర్ కోర్టును ఆశ్రయించారు. లేబర్ కోర్టు వారికి అనుకూలంగా తీర్పునిస్తూ, పర్మినెంట్ చేయాలని సూచించారు. ఈ రెండు తీర్పులూ అమలు చేయకపోవడంతో డెయిరీ యాజమాన్యం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందని మరోవారు వారంతా జిల్లా కోర్టును ఆశ్రయించారు.

పంచకర్లకు అభినందన

రమేష్‌బాబుకు శుభాకాంక్షలు చెపుతున్న జనసేన నేతలు

ప్రజాశక్తి-సీతమ్మధార :ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును జివిఎంసి కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పివిఎస్‌ఎన్. రాజు, ఇతర నేతలు కలిసి, పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పంచకర్ల రమేష్‌బాబు నియామకాన్ని పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాయని, వీరి అనుభవంతో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన సత్తా చూపి, విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సురక్షిత ఆటలు పిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరం

డాక్టర్ పి సాధన, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి

డాక్టర్ పి సాధన

ప్రజాశక్తి -గాజువాక : చిన్నపిల్లల్లో శారీరక చురుకుదనం లేకుంటే, క్రమంగా ఎముకల వ్యాధులకు కారణమౌతుందని కిమ్స్ ఐకాన్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.సాధన అన్నారు అదే సమయంలో పిల్లలు ఆటలాడేటప్పుడు తగు జాగ్రత్తలు, అప్రమత్తత అవసరమన్నారు.

ప్రమాదాలు జరిగేటప్పుడు, ఆటలాడినప్పుడు తగిలే గాయాల వల్ల పిల్లలలో మస్కులోస్కెలెటల్ డిజార్డర్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎముక పగుళ్ళు, గ్రోత్ ప్లేట్ గాయాలు,టెండినిటిస్ హిప్ అభివృద్ధి డైస్ప్లాసియా కండరాల బలహీనత, బోలు ఎముకల వ్యాధి ఈ రుగ్మతలన్నీ పిల్లల్లో పనితీరును,వారి చలనశీలతను ప్రభావితం చేస్తాయన్నారు టివి, మొబైళ్లకు అతుక్కుపోతున్న నేటితరం పిల్లలు చలనం లేని జీవితాన్ని గడుపుతున్నారని, శారీరక చురుకుదనం లేకుంటే క్రమంగా ఎముకల వ్యాధులు వచ్చే ఛాన్స్ ఉందన్నారు. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, మెట్లు ఎక్కడం వంటివి ఎముకలు బలోపేతానికి దోహదపడతాయని, వ్యాయామంతో ఎముకల కణాల్లో ఎదుగుదల ఉంటుందన్నారు. పిల్లలు ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఎముకలు, కీళ్ల ఇన్ఫెక్షన్లు అనేవి నరాలు, కండరాలు, ఎముకలు, కీళ్ళు, స్నాయువులను ప్రభావితం చేస్తాయన్నారు.

పిల్లల ఎముకలు, కీళ్ల ఆరోగ్యానికి చిట్కాలు

కాల్షియం, విటమిన్ డి, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా లభించే సమతుల, పోషకాహారాన్ని పిల్లలు తినేలా చూడాలి. పాలు, ముదురు ఆకుకూరలు, కొవ్వు చేపలు తినడం, సూర్యరశ్మి చాలా మంచిదన్నారు. అధిక బరువు ఊబకాయం సమస్యలను నివారించడానికి లేదా తగ్గించడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఎముకలు ఆరోగ్యంగా,బలంగా ఉండటానికి ఏరోబిక్స్,కొన్ని బరువు మోసే వ్యాయామాలు ముఖ్యమైనవన్నారు.అధిక బరువుతో ఉన్న పిల్లలకు చిన్నగాయాలు కూడా దారుణంగా బాధిస్తాయన్నారు. తగినంత కాల్షియం, విటమిన్-డితో కూడిన ఆహారాన్ని తీసుకోవడం, సురక్షితంగా ఆటలాడడం పిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరమన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

జిమ్‌ను ప్రారంభిస్తున్న వైసిపి నేత కాశీ విశ్వనాథం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆరోగ్యానికి తగు జాగ్రత్తలతోపాటు ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి సీనియర్ నేత బొడ్డేటి కాశీవిశ్వనాథం అన్నారు. బుధవారం పోర్టు స్టేడియంలో 'ట్రాన్స్‌సెండ్' జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌గా ఉండాలంటే వ్యాయామం అవసరమన్నారు. ఈ జిమ్‌సెంటర్‌లో ఆధునిక జిమ్ సామగ్రి అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు విశ్వనాథం స్పోర్ట్స్ క్లబ్ ద్వారా పోర్టు స్టేడియంలో పిల్లలకు అన్ని రకాల గేమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. క్రీడలతో మంచి గుర్తింపు తెచ్చుకుని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి, భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో 43వ వార్డు వైసిపి కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు బొడ్డేటి ప్రమోద్‌కుమార్, బొడ్డేటి నరేంద్ర, మురళి, ట్రైన్ స్టాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు

సిపిఎస్, జిపిఎస్ రద్దు కోరుతూ

నేటి నుండి యుటిఎఫ్ నిరవధిక దీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి

సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 19 నుండి ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్రంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం మాత్రం జిపిఎస్‌ను అమలు చేయడం సరికాదన్నారు. జిపిఎస్‌ను ఉద్యోగులు కోరుకోలేదని ఆయన గుర్తు చేశారు. జిపిఎస్‌ను అమలు చేయడం అంటే ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమే అవుతుందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 – డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి

పంచకర్లను అభినందిస్తున్న మాడుగుల నియోజకవర్గం నాయకులు

పంచకర్లను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేష్ బాబును ఆ పార్టీ మాడుగుల నియోజకవర్గ నాయకులు రాయపరెడ్డి కృష్ణ, కుంచా అంజిబాబు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. పంచకర్ల నాయకత్వంలో జనసేన పార్టీ అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. త్వరలో మాడుగుల నియోజకవర్గంలో పర్యటించాలని కోరారు. పంచకర్లను కలిసిన వారిలో మారపురెడ్డి శివ, వల్లంశెట్టి రాము, నాగులపల్లి మల్లు నాయుడు, కుమార అప్పారావు తదితరులు ఉన్నారు.

దుర్గాదేవిని దర్శించుకున్న రత్నాకర్

ప్రజాశక్తి-అనకాపల్లి

దుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా గవరపాలెం జగన్నాధస్వామి గుడి దగ్గర నెలకొల్పిన అమ్మవారిని వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ బుధవారం దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయన్ని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో ప్రతి రోజూ పుష్పాలంకరణ, కుంకుమ పూజలు, అభిషేకాలు, భక్తి గీతాలాపన, కోలాటం, సేవల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రత్నాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాధ స్వామి టెంపుల్ ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజే బాబు, కర్రి రమేష్, కర్రి రఘు, ఆళ్ల సాయికుమార్, కోటిపల్లి శ్రీను, కొణతల పరదేశి నాయుడు, మల్ల రామచంద్రరావు, కోరుమిల్లి ఆరుద్ర, పెంటకోట కోదండపాణి, రేఖక ఇంద్ర కుమార్, ఆళ్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

అగ్నిప్రమాదంలో పశువుల పాక కాలిపోయిన బాధిత రైతు మాడిన దేవుడికు విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మంజూరు చేసిన పదివేల రూపాయల చెక్కును బుధవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అందజేశారు. విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేసే రైతు దేవుడికి చెందిన పశువుల పాక ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ డెయిరీ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ సిబ్బంది హరికృష్ణ, ఎలంకాయల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల

ఘనంగా ఐసిఇయు స్వర్ణోత్సవాలు

ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న యూనియన్ ప్రతినిధులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఇయు) విశాఖపట్నం డివిజన్ 50వ ఆవిర్భావ దినోత్సవం (స్వర్ణోత్సవాలను) ఎల్ఐసి డివిజనల్ ఆఫీస్ ఆవరణలో బుధవారం సభ్యుల సమక్షంలో వైభవంగా జరుపుకున్నారు. గత 5 దశాబ్దాల కాలంగా కార్మిక సంక్షేమానికి, సభ్యుల అభ్యున్నతికి కృషి చేసిన ఐసిఇయు 1974 అక్టోబర్ 18న మచిలీపట్నం డివిజన్ నుంచి విడివడి విశాఖపట్నం డివిజన్‌గా ఏర్పడిందని యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లాది కామేశ్వరి, జి.వరప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో పనిచేసిన నాయకుల సేవలను వారు గుర్తు చేశారు. గతంలో పనిచేసిన నాయకులు వేసిన బాటలోనే నేటి తరం దూసుకు పోతోందన్నారు. గత కాలం మాదిరిగా నేడు నియామకాలు లేవన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విశ్లేషిస్తూ, ఇప్పుడు మనపై అధిక బాధ్యత పడిందన్నారు. మరింత అప్రమత్తంగా ఉంటూ, సంస్థ ఉన్నతికి పాటు పడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్ఐసిలో ఐపిఒ వచ్చిన తర్వాత యూనియన్ బాధ్యత మరింత పెరిగిందని, హక్కులను కాపాడు కావాలంటే, మరింత మెరుగైన పనితీరు కనబర్చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాబోయే సంవత్సర కాలం అనేక కార్యక్రమాలు జరుపుకోవాలని, సభ్యులంతా పాల్గొనేలా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేస్తూ, స్వర్ణ జయంతోత్సవ లోగోను ఆవిష్కరించారు.

రాజకీయ పార్టీలు ఎఫ్ఎల్‌సికి హాజరవ్వాలి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి తనిఖీ (ఫస్ట్ లెవెల్ చెకింగ్)కి వచ్చి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీల ప్రతినిధులు ప్రతిరోజు ఒకసారి వచ్చి ఈవీఎంల పనితీరును పరిశీలిస్తే బాగుంటుందన్నారు. ఈనెల 27వ తేదీన ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ జరుగుతుందని, నాటి నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తారని చెప్పారు. నవంబరు 4, 5 తేదీలు, డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలు (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహిస్తారని చెప్పారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గొర్లె సూరిబాబు (వైసిపి) కే.హరినాధ బాబు (ఆప్ ఆద్మీ) ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్) సిహెచ్.నాగేశ్వరరావు (బిజెపి) బి.శ్రీనివాసరావు (టిడిపి) ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డీటీ రవికుమార్, ఎస్ఎ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం నారాయణస్వామి నోరు అదుపులో పెట్టుకోవాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, లోకేష్‌ను విమర్శించే స్థాయి లేదని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే తెలుగు మహిళల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని తెలుగు మహిళ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా వైసీపీ మంత్రులు, శాసనసభ్యులు, ముఖ్యమంత్రితో సహా మహిళలను కించ పరుస్తూ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అన్ని పదవుల్లోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నామని చెబుతున్న ఈ పెద్ద మనుషులు మహిళల పట్ల నోటికి వచ్చినట్టు మాట్లాడడం, పిచ్చి చేష్టలు, వాగుడుకు, అంతులేకుండా ఉందన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ ఒక దళితుడివై ఉండి కూడా దళిత సమాజానికి ఏ ఒక్క ఉపకారం చేయకుండా ఇటువంటి నీతిమాలిన చర్యలకు ఒడిగుడుతున్నాడని నారాయణస్వామిపై మండిపడ్డారు. ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి వేదల సూర్యప్రభ, బీసెట్టి హేమ, బత్తుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

బోనస్ చెల్లించాలని బ్రాండిక్స్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-అచ్యుతాపురం

చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని బ్రాండిక్స్ గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యాన బుధవారం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ, బ్రాండిక్స్ యాజమాన్యం ప్రకటించిన రూ.18,700 బోనస్ అందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ సమానంగా బోనస్ ఇస్తామని యాజమాన్యం హామీ ఇచ్చి అతి తక్కువ బోనస్ వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, కాసుబాబు, లోకేష్, కార్మికులు పాల్గొన్నారు.

దసరా సెలవులను కాలేజీలు పాటించాలి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ఈ నెల 19 నుంచి 25 వరకు విధిగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియట్ కళాశాలలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం స్పష్టంచేశారు. పిఠాపురం కాలనీలోని ఇంటర్మీడియట్ ఆర్ఐఒ కార్యాలయంలో బుధవారం ఆర్ఐఒ ఆర్.సత్యనారాయణ నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ, గత ఏడాది ప్రభుత్వ ఆదేశాలను పక్కన పెట్టి దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు, వెనుకబడిన విద్యార్థులు, ఐఐటి, నీట్ పేరిట తరగతులు నిర్వహించినట్టు తెలిసిందని, ఈ ఏడాది అలా జరగకుండా అధికారులను టీమ్‌లుగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తరగతులు నిర్వహిస్తున్నట్టు పట్టుబడితే కళాశాల గుర్తింపు రద్దు, ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలతో పాటు భారీగా అపరాధ రుసుము విధించేలా సిఫారసులు చేయాలన్నారు. సెలవుల్లో విద్యార్థుల హక్కులకు ఎక్కడ విఘాతం కలిగినా విద్యార్థులు, తల్లిదండ్రులు, పౌర సమాజం apscpcr2018@gmail.com కు ఫిర్యాదులు అందిస్తే చర్యలకు సిఫారసులు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా తరగతులు నిర్వహిస్తే 9392911802, 0891-2552854 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని ఆర్ఐఒ పేర్కొన్నారు.

పిసిసి ఉపాధ్యక్షులు సుబ్బన్నకు సత్కారం

ప్రజాశక్తి -అనకాపల్లి

ఏపి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మీసాల సుబ్బన్నను బుధవారం అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. నర్సీపట్నంలో మీసాల సుబ్బన్న స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనకాపల్లి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మలపురెడ్డి కోటేశ్వరరావు, కాళ్ళ సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంట్ పరిశోధన సమన్వయకర్త బోయిన భానుమూర్తి యాదవ్, పాయకరావుపేట అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు బి.యేసు, నక్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.సత్యనారాయణ, పెందుర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ఆర్ఆర్ నాయుడు, ఎలమంచిలి నియోజకవర్గ నాయకులు సుందరపు ఈశ్వరరావు, కశింకోట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆది బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాడేపు నాయుడు, వి.రాజు పాల్గొన్నారు.

మీసాల సుబ్బన్నను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆకట్టుకుంటున్న దసరా బొమ్మలకొలువు

ప్రజాశక్తి - యలమంచిలి

స్థానిక ఒరుగంటివారి వీధిలోని సునర్ల సూర్యప్రకాష్, భాగ్యలక్ష్మి ఉపాధ్యాయ దంపతులు తీర్చిదిద్దిన దసరా బొమ్మల కొలువు పలువుర్ని ఆకట్టుకుంటోంది. దంపతులిద్దరూ ఉపాధ్యాయులు కావడంతో దసరా సెలవుల్లో బొమ్మల కొలువుదీర్చడం కొన్నేళ్లుగా వ్యాపకంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొత్త ప్రాంతాలకు వెళ్లినప్పుడల్లా అక్కడి సాంప్రదాయలు ఉట్టిపడే బొమ్మలు (మట్టి) సేకరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సంక్రాంతి, దసరా సెలవుల్లో బొమ్మల్ని ఒక చోట చేర్చి, పరిసరాల ఆడపిల్లలతో అంచెలంచెలుగా పేర్పించి, ముత్తైదువుల్ని ఆహ్వానించి, పాటలు పాడి, వారి మెప్పు పొందడం ఆనందంగా ఉంటుందని చెప్పారు. ఇక్కడి బొమ్మల కొలువులోని బొమ్మలన్నీ మట్టివి కావడం విశేషం. పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్, రబ్బరు బొమ్మలకు కొలువులో చోటులేదని నిష్కర్షగా భాగ్యలక్ష్మి చెప్పారు. వీటిని చూడ్డానికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయాలు ఏర్పాటు చేశారు. కనులారా వీక్షించే బొమ్మల నడుమ విద్యుత్ కాంతులీనే సన్నపాటి రంగుల దీపాలు అలంకరించిన తీరు చూపరులను విపరీతంగా ఆకట్టుకుంటోందని సందర్శకులు ప్రశంసిస్తున్నారు.

బిఎస్.రెడ్డికి బెస్ట్ ఇల్యూజనిస్ట్ అవార్డు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నగరానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత మహేంద్రజాలికుడు (ఇల్యూజనిస్ట్) బిఎస్.రెడ్డికి సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ మెజిషియన్స్ (కువైట్) శాఖ ది బెస్ట్ ఇల్యూజనిస్ట్ అవార్డును అందించింది. గతవారం మహా ఇంద్రజాల ప్రదర్శన నిమిత్తం దుబాయి సందర్శించిన రెడ్డిని సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ మెజిషియన్స్ శాఖ సత్కరించింది. సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ గుంగంపూ అవార్డును, జ్ఞాపిక, యోగ్యతాపత్రం అందజేశారు. పిన్న వయస్సులో మ్యాజిక్ సామ్రాజ్యానికి చక్రవర్తిగా ఎదిగిన క్రమాన్ని వివరించారు.

మేయర్‌ను విస్మరించడం సరికాదు

ప్రజాశక్తి- అనకాపల్లి

జివిఎంసి అనకాపల్లి జోన్ పరిధిలోకి మేయర్‌ను అడుగు పెట్టనివ్వలేదని, కావాలనే అధికార పార్టీ కుటిల నేత విస్మరిస్తున్నారని యాదవ్ సంఘ నాయకులు ఆరోపించారు. స్థానిక గొల్ల వీధి రామాలయం వద్ద బుధవారం యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బొట్ట చిన్ని యాదవ్, అనకాపల్లి జిల్లా సంఘం నాయకులు మోడీ వెంకటరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో బలమైన సామాజిక వర్గానికి చెందిన మేయర్ని విస్మరించడం దారుణమన్నారు. రాబోయే ప్రజాక్షేత్రంలో కుటిలనేతకు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు రాజకీయంగా పెద్దపేట వేయాలని, యాదవ సామాజిక వర్గానికి చెందిన హరి వెంకట కుమారికి మేయర్ పదవి కట్టబెట్టారని గుర్తు చేశారు. కాని మేయర్ పట్ల దేవాదాయ శాఖ ప్రోటోకాల్ పాటించలేదన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు మేయర్ పట్ల అనుసరిస్తున్న వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముగడా అప్పారావు, భరణికాన పువ్వుల శ్రీనివాస్, బొబ్బిలి గోవిందరాజులు, నమ్మి రామారావు, పల్లా సత్య అప్పారావు, భరణికాన గోవింద్, సారిపల్లి శ్రీనివాస్, సారిపల్లి సూర్యనారాయణ, వాయిబోయిన నాగు, కిల్లాడ సూరిబాబు, భరత్, సంతోష్, రాంబాబు పాల్గొన్నారు.

చోడవరంలో 'నా దేశం నా మట్టి'

ప్రజాశక్తి- చోడవరం

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సీమ సుందర్ ఆధ్వర్యంలో నా దేశం నా మట్టి అనే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ మట్టి, ధాన్యం, నీటిని కలిపి సందర్భాన్ని వివరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం అందరి భాగస్వామ్యంతో జరగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు, డిఆర్డిఎ అధికారులు పాల్గొన్నారు.

మట్టి ధాన్యం కలుపుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ఏటిఎంను కొల్లగొట్టిన కేసులో అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఏటిఎంను కొల్లగొట్టి రూ.15,17,300 నగదును చోరీ చేసిన హర్యానాకు చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితులను అనకాపల్లి టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ బి విజయభాస్కర్ కేసు వివరాలు వెల్లడించారు. స్థానిక పూడిమడక రోడ్‌లో ఉన్న ఏటీఎంలో ఈ ఏడాది మే 27 తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి ఏటీఎంలో ఉన్న రూ.15,17,300 నగదును దొంగిలించుకుపోయారు. దీనిపై అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా సిఐ మోహన్ రావు దర్యాప్తు చేపట్టారు. కేసులో దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరమైన సాక్ష్యాలను, దేశవ్యాప్తంగా ఈ తరహా దొంగతనాలు చేసే నేరస్తుల వివరాలను సేకరించి దర్యాప్తు చేశారు. ముందస్తు సమాచారం మేరకు బుధవారం కొత్తూరు జంక్షన్ వద్ద సిఐ మోహన్‌రావు తమ సిబ్బంది, మధ్యవర్తుల సమక్షంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఎలమంచిలి నుండి అనకాపల్లి వస్తున్న లారీని ఆపి అందులో ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని మధ్యవర్తుల సమక్షంలో వివరాలు సేకరించారు. దీంతో నిందితులు తమ లారీలో గంజాయి తరలిస్తున్నామని చెప్పగా దానిని క్షుణ్ణముగా తనిఖీ చేశారు. అందులో ఉన్న ఆక్సిజన్ సిలిండర్, చిన్న గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, సుమారు 16 మీటర్ల పొడవు కలిగిన నీలం ఎరుపు రంగు గల గ్యాస్ పైప్, రీడింగ్ మీటర్‌తో ఉన్న ఒక గ్యాస్ రెగ్యులేటర్, చిన్న గ్యాస్ రెగ్యులేటర్, ఒక ఐరన్ కట్టింగ్ అండ్ గ్రైండింగ్ మెషిన్, ఆరెంజ్ కలర్ సేఫ్టీ బెల్ట్, పిస్టల్‌ను పోలిన లైటర్-1, ఒక సుత్తి, ఒక బ్లాక్ స్ప్రే బాటిల్, 5 సెల్ ఫోన్లు, ఖాళీ బ్యాంక్ చెక్కులు- 2, 26 వేల రూపాయల నగదు, 22 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 6 నెలల క్రితం అనకాపల్లిలో ఏటిఎంను గ్యాస్ కట్టర్స్‌తో బ్రేక్ చేసి రూ.15,17,300 నగదును అపహరించినట్లు వారు అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఇన్చార్జి డిఎస్పి మల్ల మహేశ్వరరావు, సిఐ మోహన్రావు, ఎస్ఐలు సత్యనారాయణ, సింహాచలం పాల్గొన్నారు.

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, పరికరాలు

సాగరతీరంలో ఇగ్నో స్వచ్ఛతా హి సేవ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ

స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగంగా ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యాన బుధవారం సాగర తీరంలో స్వచ్ఛతా హి సేవలో భాగంగా పరిశుభ్రతా కార్యక్రమాలను నిర్వహించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రం ఐఎఎస్ఇలో బిఇడి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అధ్యాపకులు హాజరై పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు మాట్లాడుతూ స్వచ్ఛతా కార్యక్రమాలు మన దైనందిన జీవితంలో భాగం కావాలని ఉద్బోధించారు. ఎయు విద్యాశాఖాధిపతి డాక్టర్ టి.షారోన్‌రాజు, ఇగ్నో అధ్యయన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి.నాగరాజకుమారి, ఇగ్నో సహాయ రిజిస్ట్రార్ ఎఎల్‌పి.రావు తదితరులు పాల్గొన్నారు.

సాగరతీరంలో చెత్తను సేకరించిన ఇగ్నో విద్యార్థులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం, ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ జిల్లా కో కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆటో కార్మికుల సమస్యలపై స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుండి ఆర్‌డివో కార్యాలయం వరకు ఆటో కార్మికులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేసి, ఆర్‌డిఓ చిన్ని కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రం, లక్ష్మణ్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు గుదిబండగా మారిన జీవో 21, 31లను రద్దు చేయాలని ఆటో, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వంటి అన్ని వసతులు కల్పించి కార్మికుల జీవితానికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, నాయకులు కోరిబిల్లి శంకరరావు, టి.వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలను ఆదుకుంటాం

ప్రజాశక్తి-అనకాపల్లి : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలను ఆదుకుంటామని అడిషనల్ ఎస్పీ బి విజయ భాస్కర్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాల సమస్యల పరిష్కారం కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తూ మరణించిన పోలీసు కుటుంబాలతో వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపడతామని చెప్పారు. మీరంతా పోలీసు కుటుంబంలో సభ్యులేనని, ఎటువంటి అవసరం వచ్చిన తక్షణమే నేరుగా కలవచ్చని తెలిపారు. పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి బి.శారద పోలీసు కుటుంబాలకు రావలసిన నగదు వివరాలను తెలియజేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పి పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ సతీష్, పోలీస్ కుటుంబాలు పాల్గొన్నారు.

కడారి రమణకు డిప్యూటీ సిఎం పరామర్శ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ కడారి రమణను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంగళవారం పరామర్శించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రమణ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. త్వరగా కోలుకుని మనోధైర్యంగా ఉండాలని, వైద్య పరమైన సేవలు అందిస్తామని, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట వంటకు శ్రీను, కొమ్మినేని సన్యాసిరావు, శంభునాయుడు మండల కన్వీనర్ రమణ ఉన్నారు.

వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - యలమంచిలి : ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు బుధవారం యలమంచిలి, రామారాయుడుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించారు. వరి పంటకు ఆకుముడత, సుడిదోమ, పొడతెగులు తెగుళ్ల ఆశించినట్లు గుర్తించారు. వెంటనే రైతులతో సమావేశమై తగిన సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆకుముడత తెగులుకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలని, పొడతెగులుకు హెక్సాకొనజాల్ 400 అనే మందును ఎకరాకు 200 లీటర్ల నీటిలో 200 మిల్లీ లీటర్లలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ రమణమూర్తి, పరిశోధనా స్థానం అనకాపల్లి తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏబిఎం శిరీష, డిఆర్‌సి అనకాపల్లి ఏఒ విజేత స్థానిక వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవిప్రకాష్, ఏఒ మోహనరావు, దేముడు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

చేప పిల్లలను జలాశయంలో వేస్తున్న డిప్యూటీ సిఎం బూడి

జలాశయంలోకి చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ వారాడ నారాయణమూర్తి జలాశయంలోకి మత్స్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో 8 లక్షల 40 వేల చేప పిల్లలను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు బుధవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మత్స్యకారులతో సమావేశమయ్యారు. జలాశయంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరికీ తప్పనిసరి లైసెన్సులు ఉండాలని సూచించారు. లైసెన్స్ ఉంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ చల్లా లక్ష్మి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సింహాచలం నాయుడు, చల్ల నాయుడు, చల్ల తాతయ్యలు, జిల్లా మత్స్యశాఖ అధికారి పి ప్రసాదు, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మాతా గురునాథం, టి.నాగమణి, నిర్మల కుమారి, సంతోష్ కుమార్, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు

సందేశాత్మకంగా ఆహ్వాన నాటకోత్సవాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో కర్రి రమేష్ జ్ఞాపకార్థం కర్రి సన్యాసినాయుడు ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికోత్సవాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. మంగళవారం రాత్రి శ్రీసాయి సంతోషి నాట్యమండలి సురభి స్టేషన్ ఘనపూర్ హైదరాబాద్ వారు ఘంటసాల నాటిక, పొన్నూరు రసరుచి వారు త్రిజుడు నాటిక, మైత్రి కళానిలయం విజయవాడ వారు ఇతిహాసం నాటికలను ప్రదర్శించారు. మనిషి ఔన్నత్యానికి, ఉత్తమత్వానికి నిదర్శనం మంచితనం, మానవత్వాలే గాని కులం మతం, ధనం కాదని తెలియజేసే త్రిజుడు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఇతిహాసం నాటిక ద్వారా సహనంలో భూమికన్నా ఓర్పు గలది, ప్రేమను పంచడంలో ప్రకృతి కన్నా బలమైనది, కష్టంలో ఓదార్చి నిలవగలిగింది అమృతమూర్తి తల్లి అని ఎంతటి మహాత్ములైన తల్లి కడుపున జన్మించాలని, అలాంటి తల్లిని మనం గౌరవిస్తున్నామా, ప్రేమిస్తున్నామా, ఆదరిస్తున్నామా అని తెలియ చెప్పేదే ఈ నాటిక కథ అంశం. ఈ రెండు నాటికలు ప్రేక్షకులను అలరించాయి.

సిసి డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం రేబాక గ్రామపంచాయతీ నిధుల నుండి సుమారు నాలుగు లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి ఎంపీపీ గొర్లె సూరిబాబు బుధవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషం, వైయస్సార్సీపీ నాయకులు మంత్రి సత్తిబాబు, మార్టూరు లక్ష్మణ్, సాయి సచివాలయం కన్వీనర్లు కోన కిషోర్, ఇంటి లక్ష్మణరావు, 4వవార్డు మెంబర్ పోలవరపు వెంకట్, మంత్రి నాని, కోట సత్తిబాబు, కోట చిన్న, పాల్గొన్నారు.

మొండికండిలో సమగ్ర భూ రీసర్వే

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మండలంలోని వేములపూడి రెవెన్యూ పరిధిలోని మొండికండి గ్రామంలో బుధవారం నర్సీపట్నం మండల తహసీల్దార్ హెచ్ అన్నాజీరావు పర్యవేక్షణలో మండల సర్వేయర్ టి డి వి ప్రసాద్ సమగ్ర భూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో సాగు విస్తీర్ణం డేటా నిర్ధారణ చేపట్టారు. వేములపూడి రెవెన్యూ పరిధిలో 4300 ఎకరాలు భూ రీ సర్వే చేపట్టవలసి ఉండగా, ఇప్పటికే 800 ఎకరాలు రీ సర్వే పూర్తి చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. త్వరలోనే వేములపూడి రెవెన్యూ పరిధిలో సమగ్ర భూ రీసర్వేను సర్వే బృందాలతో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, భూముల సమగ్ర సర్వే ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందాలనే ఉద్దేశంతోనూ, భూ వివాదాలు, తగాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సర్వే సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో విద్యార్థులకు శిక్షణ

పుస్తకాలు చదువుతున్న పిల్లలు

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల శిక్షణా శిబిరం సందర్భంగా బుధవారం గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, స్టోరీ లిజనింగ్ నిర్వహించారు. పిల్లలతో పద్యాలు, తెలుగు సామెతలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: "చదవడం మాకిష్టం" కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. లైబ్రేరియన్ పి.దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు పర్యవేక్షణలో విద్యార్థులకు కథలు చెప్పడం, చెప్పించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.దమయంతి మాట్లాడుతూ, 19న పేపర్ క్రాఫ్ట్, 20న డాన్స్, 21న పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు, విశ్రాంత సీనియర్ గ్రంధ పాలకుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.

నియామకపత్రాన్ని అందిస్తున్న ఆర్‌డిఒ జయరామ్

డివిఎంసి మెంబర్‌గా చలపతి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం సబ్ డివిజనల్ విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ (పి ఓ ఏ)సభ్యులుగా చిట్ల చలపతి రావును నియమించినట్లు ఆర్డీవో హెచ్‌వి జయరామ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఇంతవరకూ ఇక్కడ మెంబర్‌గా ఉన్న అప్పలరాజు ఇటీవల అనకాపల్లి జిల్లా డివిఎంసి మెంబర్‌గా ఎన్నికయ్యారు. దీంతో. చలపతిని నియమించినట్లు తెలిపారు. గ్రామాల్లో వివక్ష జరగకుండా బాధ్యత కలిగి వ్యవహరిస్తానని చలపతి విలేకరులకు తెలిపారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

-పలు చోట్ల వైద్య శిబిరాలు

గోపాలపట్నంలో పరిశీలిస్తున్న కలెక్టర్

కోటవురట్ల మండలం లింగాపురంలో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం: **జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. ఈ మేరకు బుధవారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.**

గోపాలపట్నం : 92వ వార్డు నరసింహనగర్, పెందుర్తి అయ్యప్ప కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ పర్యవేక్షించారు. రోగులతో మాట్లాడి, వైద్యసేవలను వినియోగించుకోవాలన్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావుకు సూచనలు చేశారు. వైద్యశిబిరాల్లో ఆరోగ్యసురక్ష జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, ఎంపిహెచ్ఇఒ బి.నాగభూషణం, స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని కోరాడలో ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిపి కె.రాంబాబు పరిశీలించారు. 15రకాల పొడి చిరుధాన్యాలతో తయారు చేసిన 30 రకాల వంటకాలను ఎంపిపి, ఎంపిడిఒతోపాటు పలువురు రుచి చూశారు. స్థానిక సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయగా, గద్దపేట. గొల్లలపాలెం, దువ్వపేట. గ్రామాల ప్రజలు వైద్యసేవలు పొందారు. ఎంపిడిఒ విజయ్ కుమార్, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు. రేవిడి పిహెచ్‌సి వైద్యసిబ్బంది శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు

ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం సచివాలయంలో ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ప్రత్యేకాధికారి పద్మ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 500మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు సర్పంచ్ లంక లావణ్య, రాంబాబు, ఎంపిడిఒ అడపాలవరాజు, ఎంపిహెచ్ఇఒ పరమేశ్వరరావు, వైసిపివర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్‌ఎంపిపి పాండ్రంకి శ్రీను, డాక్టర్లు గంగునాయుడు, సాంబమూర్తి పాల్గొన్నారు.

మాధవధార : 51వవార్డు మాధవస్వామి కల్యాణమండపంలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు పాల్గొన్నారు. ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న స్పెషలిస్ట్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, జెడ్‌సి ఆర్‌జివి.కృష్ణ, ఎఎంహెచ్ఒ సునీల్, ఎపిడి పద్మావతి, వైసిపి మండల అధ్యక్షులు కృష్ణారావు, మహిళానేత పేడాడ రమణికుమారి, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, ప్రసన్న రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, పైడి ప్రతాప్, బి తిరుమలరావు, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, పొన్నాడ అప్పారావు, రత్నం, వరలక్ష్మి, రాణి, రెడ్డి, భాను, వినోద్, అప్పలనాయుడు, రంజిత్ పాల్గొన్నారు

మాడుగుల : మండలంలోని పొంగలిపాక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వైస్ ఎంపీపీ తాళపురెడ్డి రాజారాం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో కేజే పురం కింతలి పీ.హెచ్.సి వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పొంగలిపాక సర్పంచ్ నాయిని సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ ఉండూరు దేవుడు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట: ఎంకె.పట్నం పంచాయతీ మండల పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మాజీ సర్పంచ్ పోతల గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ,18 రకాల వైద్య పరీక్షలు చేసి 108 రకాల మందులను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపిడిఒ ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ పోతల గౌరీ శంకర్, సచివాలయం కన్వీనర్ రేవళ్ల ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాజుకుమార్ పాల్గొన్నారు.

కోటవురట్ల: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు అన్నారు. లింగాపురం సచివాలయ పరిధి గ్రామాలకు గ్రామంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 405 మందికి పలు వైద్య పరీక్షలు వైద్య సేవలు అందించి మందులు అందజేశారు, 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకరత్నం, ఎంపీటీసీ సుజాత పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని రైవాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. దీనిని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, సర్పంచ్ చల్లా లక్ష్మి, ఎంపిటిసి ఒగ్రకుల గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : మండలంలో గాంధీ గ్రామ హైస్కూల్ వద్ద బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో సుమారు వెయ్యి మంది మంది వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైసిపి వైద్యం విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండారు సత్యనారాయణ, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ గాడి అప్పారావు, ఎంపీడీవో శ్యామసుందర్ పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం గ్రామ సచివాలయం-2 ఆదిరెడ్డి పాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ నాయుడు, వైసిపి నాయకులు కోటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని వారాడలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పిటిసి ఈర్ల అనురాధ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాండ్రేగులు శశిదేవి, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని శంకరం పాఠశాలలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి గొర్లి సూరిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, సర్పంచులు పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ, గొంతిన షాజావతి, ఎంపీటీసీ అప్పలనాయుడు, వార్డు మెంబర్లు తాతబాబు, గణేష్ పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణంలోని కోట్ని వీధిలో జరిగిన ఆరోగ్య సురక్ష శిబిరంలో వైసిపి నాయకులు జాజుల రమేష్, కోరుకొండ రాఘవ, కారుకుండి కన్నబాబు, మాధురి నాయుడు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష గొడిచెర్ల పిహెచ్ సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షించి మందులను అందజేసారు. పోషకాహార స్టాల్ ను ఏర్పాటు చేశారు

30 న ఆరోగ్య సురక్ష

మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో ఈనెల 24న జరగాల్సిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 30వ తేదీకి మార్పు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.24 న దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించినందున 30 న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని, గ్రామస్తులు గమనించాలని కోరారు.

ఎస్.రాయవరం: మండలంలో ఉప్పరపల్లి గ్రామ జెడ్.పి.పి.స్కూల్ ప్రాంగణం లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర్ల దేవి, గ్రామ సర్పంచ్ సేనాపతి శ్రీరాములు, వెంకటాపురం సర్పంచ్ కొప్పిశెట్టి సత్యం, ఎంపీడీవో ఎన్ రామచంద్ర మూర్తి విజయ్ కుమార్ ఎంఈఓ ఏ.ఎన్.ఎస్. ఏ.ఎన్ మూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపిపి మణికుమారి

బాధితులకు వితరణ

ప్రజాశక్తి-గొలుగొండ: గుండుపాల గ్రామంలో రెండు రోజులు క్రితం రెండు సిలిండర్స్ పేలి రెండు ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి బుధవారం బియ్యం, కొంత ఆర్థిక సాయం అందజేశారు. రెండు కుటుంబాలకు చెరో 55 కేజీల బియ్యం, నగదును అందజేశారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఎంపిపి హామీ ఇచ్చారు. సర్పంచ్ రామకృష్ణ, ఎంపిటిపి నూకరత్నం పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు బుధవారం నర్సీపట్నం నవ్య లైన్స్ క్లబ్ సభ్యులు రూ.20వేల ఆర్థిక సాయం, నెల రోజులకు సరిపడా నిత్యావసరాలు అందజేశారు. అలాగే నవ్య లయన్స్ క్లబ్ సభ్యులు చెరుకూరి ఇందిర రూ. 2 వేలు, వెలగా నారాయణరావు రూ. 2వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సన్యాసిపాత్రుడు, క్లబ్ అధ్యక్షులు జి.చంద్రరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజు

సాగునీటి వనరులను మెరుగుపరుస్తాం

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్‌ఎన్.రాజు

ప్రజాశక్తి-రోలుగుంట: తమ ప్రభుత్వం వస్తే సాగునీటి వనరుల మెరుగునకు పూర్తి స్థాయిలో కార్యాచరణ చేపడతామని జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిఎస్‌ఎన్.రాజు అన్నారు. బుధవారం రోలుగుంట మండలం కొండసంత, కొమరవోలు ఆవ తదితర సాగునీటి వనరులను క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, రోలుగుంట మండల రైతాంగం పూర్తిగా వ్యవసాయ పంటలపై ఆధారపడి జీవిస్తుందన్నారు. రోలుగుంట మండలం ఆనుకొని కొండసంత ప్రాంతంలో జలాశయం ఉందని, దీనిపై గత ప్రభుత్వాలు చిత్తశుద్ధితో న్యాయం చేయలేదన్నారు. గతంలో దీనిపై సర్వే కూడా చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రతీ నియోజకవర్గంలో రిజర్వాయర్లు ఉన్నాయని, చోడవరంలోని ఒక్క రావికమతం మండలంలో కల్యాణపులో రిజర్వాయర్ మాత్రమే ఉందన్నారు. మిగతా మూడు మండలాలు వర్షాధారంపైనే ఆధారపడాల్సి వస్తుందన్నారు. రోలుగుంట మండలంలో సాగునీటి వనరులు ఉన్నా దీనిపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్రినాధ్, దొరబాబు పాల్గొన్నారు.

వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న మిస్సెస్ వైజాగ్ సాక్షి బజాజ్

ఆకట్టుకున్న జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శనను బుధవారం బీచ్ రోడ్డులోని ఒక హోటల్‌లో మిసెస్ వైజాగ్ సాక్షి బజాజ్ ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్రోత్పత్తులను తిలకించారు. వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశం లోని 14 రాష్ట్రాల చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ తదితర 75 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికునికి నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అబిద్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ ప్రమాదంలో గాయపడ్డ కార్మికునికి సిఐటియు పోరాట ఫలితంగా లభించిన ఆర్థిక సాయాన్ని బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.నర్సింగరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు భోగేష్, కొండారావు, సీర రమణ, సూరిబాబు పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందజేస్తున్న సిఐటియు నాయకులు

నిరసన తెలుపుతున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

పాలస్తీనాపై దాడులు ఆపండి

-చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలి

-సిఐటియు నాయకులు జిఎస్ రాజేశ్వరరావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దమనకాండను ఖండిస్తూ బుధవారం డాబాగార్డెన్స్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎఐబిడిపిఎ, సిడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జిఎస్.రాజేశ్వరరావు మాట్లాడుతూ, అమెరికా ప్రోత్సాహంతోనే పాలస్తీనాపై దాడులు జరుగుతున్నాయన్నారు. హమాస్ ఉగ్రవాద చర్యలను బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు బలపరచడం లేదని, అలాగే ఇజ్రాయిల్ దాష్టీకాన్ని సమర్థించడం లేదని తెలిపారు. యుద్ధం పేరుతో అమాయక ప్రజలపై జరుగుతున్న దాడులను మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. అతివాద, మితవాద ఉగ్రవాదం వల్ల ముఖ్యంగా శ్రామిక వర్గానికి, కార్మిక వర్గానికి నష్టం కలుగుతుందన్నారు. అందుకే ఇరుదేశాలు చేస్తున్న దాడులను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిఇసిహెచ్‌వి.సాగర్, కె.రామాంజనేయులు, పి.లచ్చిరాజు, ఎ.అస్రఫ్, సురేష్, బుడ్డి, దొర, మూర్తి, ఆర్.సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

చీడికాడ జగనన్నకు చెబుదాంలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి- చీడికాడ: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. మండల కేంద్రమైన చీడికాడ తులసి కళ్యాణ మండపంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతూ, రెవిన్యూ శాఖ, హౌసింగ్ పేమెంట్ల సమస్యలపై వినతలు అధిక సంఖ్యలో వచ్చినట్లు తెలిపారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు టిడిపి నాయకులతో కలిసి వచ్చి నియోజవర్గంలో పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ, దేవరపల్లి మండలంలో కలిగొట్ల బ్రిడ్జి వద్ద ఏటిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, దీంతో బ్రిడ్జి కోతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇసుక తవ్వకాలను ఆపాలని పలుమార్లు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకి విన్నవించినా చర్యలు తీసుకోలేదని ప్రసాద్ రావు వాపోయారు. నిలిచిపోయిన కలిగొట్ల వంతెన అప్రోచ్ పూర్తి చేయాలని, శిథిలావస్థలో ఉన్న మాడుగుల నుండి కింతలి రోడ్డు మెరుగు పరచాలని, ఘాటి రోడ్డు నుండి తాటిపర్తి వరకు తారు రోడ్డు వేయాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్టు ప్రసాద్‌రావు తెలిపారు. గిరిజన గ్రామాల్లో గిరిజన సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘ నాయకులు అజయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శర్మ, డిఆర్ డిఎ పిడి లక్ష్మీపతి, ఎఎస్పి ప్రభాకర్‌రావు, తహసిల్దార్ బీవీ రాణి, ఎంపీడీవో జయ ప్రకాష్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

భూ సర్వేపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కోటవురట్ల: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సమగ్ర భూ సర్వే పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ తహసిల్దారు సోమశేఖర్ అన్నారు,. బుధవారం ఆయన గ్రామ సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ సర్వేయర్లు రైతులతో మమేకమై ఎటువంటి పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు, ప్రస్తుతం జరుగుతున్న బోడపాలెం, పాములవాక, గ్రామాల్లో జరుగుతున్న సర్వే రైతులకు ముందస్తుగా సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి నానిబాబు, పలువురు విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్

రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: చిన్ననాటి నుండి తమతో చదువుకుని, ఆర్థికంగా చితికిపోయిన తమ సహచరునికి నర్సీపట్నం కళాశాలలో 1976- 79 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు తమతో చదువుకొన్న తిరుమలనేడి రామనారాయణ కుటుంబ సమస్యల నేపథ్యంలో ఏలూరులో స్థిరపడ్డారు. వ్యాపారంలో నష్టపోయి ఆర్థికంగా చిదిగి పోయిన ఆయన పరిస్థితిని గమనించిన స్నేహితులు ఆయనకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వ్యవస్థాపకులు చింతకాయల సన్యాసి పాత్రుడు మాట్లాడుతూ, అందరూ కలిసి ప్రతినెలా కొంత మొత్తాన్ని నిధిగా ఏర్పాటు చేసుకున్నామని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కర్రి రాంగోపాల్, జీకే ఆర్ కుమార్ బాబు, పిల్లా వెంకటేశ్వరరావు, టి.సత్యం నాయుడు, ఎస్.ప్రేమాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు

శ్రీ ప్రకాష్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -పాయకరావుపేట: సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ పోటీలు ఈ నెల 14నుండి 16 వరకు హైదరాబాద్ గండిపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ నుండి బాలుర విభాగంలో 54జట్లు, బాలికల విభాగంలో 24జట్లు పాల్గొన్నాయి. హెూరా హెూరీగా సాగిన ఈ పోటీల్లో స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ 24 నుండి 27 వరకు హర్యానా రాష్ట్రం కర్నాల్‌లో ఎస్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వికే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ మూర్తి, అపర్ణ, నీలాదేవి, కోచ్ లక్ష్మణ్ తదితరులు అభినందించారు.

లక్ష్మీ హ్యుందాయ్‌లో దసరా ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆటోమొబైల్ రంగంలో 25 ఏళ్లుగా విజయపథంలో దూసుకుపోతున్న లక్ష్మీ హ్యుందాయ్ దసరాకు మరిన్ని అత్యుత్తమ ఆఫర్లను వినియోగదారులకు అందిస్తోందని ఆ సంస్థ సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్ ప్రజాశక్తికి తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో తమకు 50కి పైగా సేల్స్ , సర్వీస్ సెంటర్లు ఉన్నాయన్నారు. తద్వారా సుమారు 8 నుంచి 10 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని, వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన వాహనాలను అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. డీజిల్ వాహనాలతో పాటు తమ వద్ద ఎలక్ట్రానిక్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆటోమొబైల్ రంగంపై మక్కువతో కంభంపాటి రామ్మోహన్ రావు స్థాపించిన ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. విశాఖ నగరంలో తమకు ఐదు శాఖలు ఉన్నాయని, ఆ ఐదు శాఖల్లో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. తమ వద్ద డీజిల్ విభాగంలో రూ.5.99 లక్షలు మొదలుకొని రూ.38 లక్షల వరకు గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ20, ఆరా, వెన్యూ, క్రెటా, ఎక్స్టర్, అల్కాజర్ , తుషన్, వంటి పలు వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ఎలక్ట్రానిక్ వాహనాల విభాగంలో కోన, ఐకానిక్ -5 వాహనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. దసరా పండగను పురస్కరించుకొని తమ సంస్థ మోడల్ వారీగా రూ.40 వేల నుండి రూ.2 లక్షల వరకు పలు రకాల ఆఫర్లు అందిస్తోందని, ఫ్రీ ఇన్సూరెన్స్, యాక్సెసరీస్, సర్వీస్ వారంటీ వంటి వాటిపై అద్భుతమైన ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని లక్ష్మీ హ్యుందాయ్ అవుట్ లెట్‌ను సందర్శించి కావలసిన సేవలు పొందాలని ఆయన వినియోగదారులను కోరారు.

సిఇఒ శ్రీనివాస్



పట్టాల రద్దుపై రైతుల ధర్నా

ప్రజాశక్తి -రావికమతం: ప్రభుత్వం గతంలో ఇచ్చిన పట్టాలను రద్దు పరిచిన మండల స్థాయి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ కవగుంట గ్రామానికి చెందిన పలువురు రైతులు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం 2013, అంతకుముందు పేద రైతులందరికీ పట్టాలు పంపిణీ చేసిందన్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న భుహక్కు భూ రక్ష సమగ్ర భూ సర్వేలో భాగంగా కవగుంట, బుడ్డిబంద గ్రామాలలో సర్వే నిర్వహించారని రైతులు తెలిపారు. ఈ సర్వేలో కొద్దిమంది మండల స్థాయి అధికారులు పైసలకు కక్కుర్తి పడి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేశారన్నారు. సర్వే నెంబరు పక్కన ఉన్న సుమారు 25 మంది రైతులకు గతంలో ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని, ఆన్లైన్ ఉన్నప్పటికీ వారందరి తాలూకా పట్టాలను రద్దు పరచడం పట్ల గ్రామానికి చెందిన రైతులు రొబ్బ వరహాలు దొర, సమాల కళ్యాణం, నమ్మి రామనాయుడు, ఉరికిటి బంగారమ్మ, నమ్మి రాము, దాసరి అచ్చియమ్మ, బీరా పరిసరాము, దేవర మారమ్మ ,తురాయి రాజు, సిద్ధ లక్ష్మి, రొబ్బ నాగరాజు, తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తప్పు చేసిన వ్యక్తులపై రైతాంగానికి త్వరితగతిన న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

పట్టాలు చూపుతున్న రైతులు